

ఎంఎల్‌సి ఎన్నికలు

పారదర్శకంగా నిర్వహించాలి

ఎన్నికల సిబ్బందికి పరిశీలకుల సూచన

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు భాస్కర్, శశిధర్, కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంఎల్‌సి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలన్న ఆలోచనతోనే సూక్ష్మ పరిశీలకులను కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిందని తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎస్‌హెచ్ కాటమనేని భాస్కర్, కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన నిబంధనల ననుసరించి ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. శిక్షణలో పాల్గొన్న సూక్ష్మపరిశీలకులకు వారు దిశా నిర్ధేశం చేశారు. సుక్ష్మపరిశీలకులంతా ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. శిక్షణలో తెలుసుకున్న విషయాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల విధి నిర్వహణలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఈ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జారి చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ జరుగుతుందా.. లేదా అని సూక్ష్మ పరిశీలకులు పరిశీలించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ, పోలింగ్ రోజున పోలింగ్ మొదలైనప్పటి నుండి పూర్తి అయ్యేంత వరకు పోలింగ్ ప్రక్రియను మైక్రో అబ్జర్వర్ సూక్ష్మ దష్టితో పరిశీలించాల్సి ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్లు ఏ విధమైన విధులు నిర్వర్తించాలన్న అంశాలపై జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివా రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లకు వివరించారు. జిల్లా ఎస్.పి సిహెచ్ విజయ రావు, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నగరపాలక సంస్థ కమీషనర్ హరిత, అడిషనల్ ఎస్.పి హిమవతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నుడా విసి టి. బాపిరెడ్డి, జడ్పి సిఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, డ్వామా పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి వెంకటయ్య, ఎల్.డి.ఎం. శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రశాంతం

ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-నెల్లూరు

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఉద్యోగి

తూర్పు రాయలసీమ నియోజ కవర్గ ఉపాధ్యాయుల, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులకు హాజరవుతున్న పలువురు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగిం చుకున్నారు. సోమ వారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన సూక్ష పరిశీలకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్ర మంలో పాల్గొన్న ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ విధానంలో వినియోగిం చుకు న్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ను కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు, ఎస్‌పి సిహెచ్ విజయరావు, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, నోడల్ అధికారులు వెంకట్రావు, శ్రీనివాసులు పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన నగరంలోని విఆర్‌పీజీ కళాశాలలో నిర్వహించే ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి హాజరైయ్యే సిబ్బందికి సైతం మరో నాలుగు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఎంఎల్‌ఏ శ్రీధర్‌రెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి, కుళాయి, డ్రైను, ఖాళీ స్థలం, వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతి ఇంటి నుంచి యూజర్ చార్జీల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు కమిషనర్ హరిత ఆదేశించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన పెంచి, నగర వ్యాప్తంగా అన్ని షాపులను లైసెన్సుల పరిధిలోకి తేవాలని శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో (క్లాప్) భాగంగా ప్రతీ ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని, యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సచివాలయాల వారీగా పన్నుల లక్ష్యాలను నిర్దేశించి, వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. వివిధ యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కషి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. భారీ హోర్డింగ్స్ ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను యాడ్ ఏజెన్సీలు కచ్చితంగా పాటించేలా జాగ్రత్తలు వహిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రకటనలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సచివాలయ అడ్మిన్, వి.ఆర్.ఓ, ప్లానింగ్ కార్యదర్శులను సమన్వయం చేసి రీ సర్వే పనులను వేగవంతం చేయాలని, సర్వేలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరచాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా రీ సర్వే పనులను పూర్తి చేసి, రికార్డులను పదిలపరచాలని కమిషనర్ సూచించారు. అన్ని డివిజనుల్లో వీధి కుక్కల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, కుక్కలపై ఫిర్యాదులను 9553219996 నెంబరుకు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని ప్రజలకు సూచించారు. పన్ను వసూళ్ళలో సచివాలయ కార్యదర్శులకు వారాంతపు లక్ష్యాలను నిర్దేశించాలని, లక్ష్యాలు పూర్తి చేయనివారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కషి చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ హరిత

వంతెన నిర్మాణం కోరుతూ

త్వరలో జలదీక్ష : శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

పొట్టేపాళెం గ్రామ సమీపంలోని కలుజు వద్ద ప్రభుత్వం ఒంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ అతి త్వరలో 9 గంటల పాటు జలదీక్ష నిర్వహించనున్నట్లు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 34వ డివిజన్లో గూటూరు శ్రీధర్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయం ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అనుమానం ఉన్నచోట ఉండకూడదని 15 నెలల రాజ్యాధికారాన్ని వదులుకొని బయటకు వచ్చానన్నారు. తాను అత్యంత కష్టకాలంలో ఉన్నప్పటికీ , ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించానన్న కారణంతో తనపై కేసులు బనాయించినా, ఏడాదిపాటు జైల్లో పెట్టినే లెక్క చేసే ప్రసక్తే లేదన్నారు. విద్యార్థి జీవితం నుంచి రాజకీయాల్లో ఉన్నానని, ఎన్నో బెదిరింపులు చూశానని, ప్రజల ఆశీస్సులు ముందు కష్టాలు లెక్కలేదన్నారు.

రామాచార్యులకు అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని తోటపల్లి గ్రామం పంచాయతీ మాజీ సర్పంచ్ ఈదురు రామా చార్యులుకు ప్రజాసేవ దురంధర అవార్డు దక్కింది. అవార్డును సర్.సి.వి. రామన్ అకాడమీ (సేవా) సాంస్కృతిక సంస్థ, శ్రీకష్ణ సేవా సంస్థాన్ సం యుక్తంగా ఈ అ వార్డును రామాచార్యులకు అందజేశాయి. ఉగాది సువర్ణ కంకణ అవార్డుల సంబరాలలో భాగంగా సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈ అవార్డును రామాచార్యులు అందుకున్నారు. నిరంతర ప్ర జాసేవ దురంధర అవార్డు గ్ర హీత రామాచార్యులును సినీ, టెలివిజన్ నటులు సాయి కిర ణ్ సువర్ణ కంకణంతో సత్కరిం చగా, చాముండేశ్వర మహర్షి అధ్యక్షులు, రుద్రాక్ష వైభవం శ్రీకష్ణ సేవా సంస్థాన్ డాక్టర్ శ్రీ కష్ణ శాలువాతో ఘనంగా స త్కరించారు. సినీ నటులు సు మన్ చేతుల మీదుగా రామా చార్యులు జ్ఞాపికను అందుకు న్నారు. ఎస్ పి కమాండెంట్, డాక్టర్ కె.ఎన్.రా వ్, ఎ.సి.పి అసెంబ్లీ సెంట్రల్ జోన్ రాందాస్ తేజావత్, సి.వి. రామన్ అకాడమి ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు

స్థానిక అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు, కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కరేడు గ్రామ వాస్తవ్యులు సోమవారం పేరూరి సత్యనారాయణ భార్య జయలక్ష్మి కందుకూరు ఆలయాన్ని దర్శించి అభివద్ధి కార్యక్రమాలు చూసి తన వంతుగా రూ.5,116లు విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. మాదాల మాల్యాద్రి, ఆలయ పూజారి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు పంపిణీ చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అంగన్వాడీ కార్యకర్తలు ఎస్.కె. మస్తానమ్మ, ఎం. కవిత, ఆర్. అనిత, ఎస్. కె. లహిత సుల్తానా, డి. మస్తానమ్మ, వి. పోలమ్మ, ఆర్. భాగ్యమ్మ తదితరులు సోమ వారం తహశీల్దార్ శివయ్యను కలసి వినతిపత్రం అందజేశారు.

పిడిఎఫ్ అభ్యర్థుల విజయం కోరుతూ

ముమ్మర ప్రచారం

ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంఎల్‌సి ఎన్నికల్లో బరిలో నిలిచిన పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డిల విజయం కోరుతూ నగరంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. 23వ డివిజన్‌లో సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ , ఆవాజ్ , పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. రూరల్ పరిధిలో గల 27వ డివిజన్ పోలీస్ కాలనీ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, పి బాబురెడ్డిలను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మణి. రిక్షా యూనియన్ నాయకులు నారాయణ. సిఐటియు కార్యకర్తలు పిచ్చయ్య. చిన్న రమణయ్య. శివారెడ్డి. కుమార్ మేస్త్రి. సెల్వి మేస్త్రి. తదితరులు పాల్గొన్నారు. మూలాపేట ప్రాంతంలోని సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పరమేశ్వరి నగర్ ప్రాంతాలలో, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అల్లాడి గోపాల్ ,ఎం. నాగేశ్వరరావు , ఎస్ అంజి రెడ్డి పాల్గొన్నారు. 26వ డివిజన్ పరిధిలో గల వేదాయపాలెం, త్యాగరాజు నగర్ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపును కోరుతూ సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి. సంపత్ కుమార్, శాఖ కార్యదర్శి ఎస్‌కె . కాలేషా, పులిమి. నరసింహారెడ్డి, డి. శ్రీనివాస బాబు, బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం సిఐటియు రూరల్ ఆటో శాఖ (ఆధ్వర్యంలో) నిరంతరం ప్రజల,ఉద్యోగులు సమస్యలపై పోరాడే నాయకులు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ ప్రచారం నిర్వహజంచారు. రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్ (రూరల్ ఆటో శాఖ) కార్యదర్శి టి, వెంకీ , సభ్యులు మహేష్,హరి తదితరులు పాల్గొన్నారు. 16వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం శాఖ నాయకులు ఆర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

నెల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు

మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పుర స్కరించుకుని నెల్లూరు దర్గామిట్టలోని ఎపి ఎన్‌జిఒస్ అసోసియేషన్ భవనం ఆవరణంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎపి ఎన్‌జిఓ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.పెంచలరావు, నాయుడు వెంకటస్వామిలు తెలిపారు. సోమవారం ఎన్‌జిఓ సంఘం నాయకులు పలువురు కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబును కలిసి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహిళా క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథులుగా కలెక్టర్ హాజరౌతున్న నేపథ్యంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలకు కలెక్టర్ హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా , నగరంలో ప్రభుత్వ రంగాలకు చెందిన మహిళా ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఎపి యన్ జీ ఓస్ అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు. వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం. ఆంజనేయ వర్మ,రాష్ట్ర మహిళా విభాగం వైస్ చైర్ పర్సన్ కె.స్వర్ణలత, జిల్లా చైర్ పర్సన్ యు.చిన్నమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ. కరుణమ్మ,జిల్లా మహిళా కన్వీనర్ ఏ వీ యస్ శారద నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా.రామకష్ణారెడ్డి, డేగల. మార్కండేయులు,కోశాధికారి సురేష్, సంయుక్త కార్యదర్శి షేక్. షంషుద్దీన్ ఉన్నారు.

కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఎన్‌జిఒస్ నాయకులు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

రోగులను నిర్లక్ష్యం చేయొద్దు : మానుగుంట

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు ఏరియా వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు ఏరియా వైద్యశాల అభివద్ధి కమిటీ సమావేశం మహీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏరియా వైద్యశాల రిసెప్షన్ కౌంటర్లో ఉన్న వ్యక్తి రోగుల పట్ల నిర్లక్ష్య భావనతో వ్యవహరించటం తాను స్వయంగా చూశానని చెప్పారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది ఆగౌరవంగా ప్రవర్తిం చటం సరి కాదన్నారు. ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించి రోగుల పట్ల ఎలా ప్రవర్తిం చాలో అవగాహన కల్పించమని కోరారు. సోమవారం రిసెప్షన్ కౌంటర్లో రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించని వ్యక్తిపై చర్యలు తీసుకుంటూ షోకాజు నోటీసు ఇవ్వాలని సమావేశంలో మహీధర్ రెడ్డి సూచించారు. రోగులకు అవసరమైన మందులు ఆసుపత్రిలో ఎందుకు ఉండటం లేదని ఆయన ఆయన ప్రశ్నించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల పాల్గొన్నారు.

సాయి మందిరం వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -పొదలకూరు

పొదలకూరులోని షిరిడి సాయిబాబా మందిరం లో సోమవారం 17 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆకులూరు హేమంత్ కుమార్, అనూరాధ దంపతులు ప్రణవ పతాకావిష్కరణ గావించారు. అనంతరం స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర రావు ను సత్కరించారు. షిరిడి సాయిసేవా సమితి సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు చీమకుర్తి రాజగోపాల్,నాగిశెట్టి దామోదరరావు, కోశాధికారి పంగులూరు సుబ్బానాయుడు, సభ్యులు లక్కాకుల ఆనందరావు, నెట్టెం భాస్కర్ నాయుడు, తుమ్మల శ్రీనివాసులు,కదిరి పెంచల ప్రసాద్ ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

పూజలు నిర్వహిస్తున్న సిఐ

పొదుపు మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-సైదాపురం : రానున్న మహిళా దినోత్సవాన్ని పురస్కరించకుని స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. కుర్చిలాట, నిమ్మకాయ స్పూన్ ఆటలను సోమవారం నిర్వహించారు. పోటీలో గెలిచినవారికి మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని ఎపిఎం రాధమ్మ తెలిపారు.

పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందు కూరు వారి ఆధ్వర్యంలో సోమవారం పేదవారికోసం కందుకూరు ఊరి బయట నిస్సా యులైన వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించారు. ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, నాని, షంషఉద్దీన్ పాల్గొన్నారు.

వృద్ధులకు భోజన ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం

అధ్వానంగా రోడ్డు పనులు


పనులు పరిశీలిస్తున్న సుబ్బానాయుడు

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలంలోని మాతినవారిపాలెం నుండి సర్వాయపాలెంకు వేసే సిసి రోడ్డు నిర్మాణ పనులు నాశిరకంగా జరుగుతున్నాయని, అధికారులు స్పందించి, సంబంధిత గుత్తేదారులపై చర్యలు చేపట్టాలని టిడిపి కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సంబంధిత రోడ్డు పనులను పరిశీలించారు. నిర్మాణానికి అక్కడి తోటల్లోని మట్టి సముద్రపు ఇసుక ఉపయోగిస్తున్న విషయాన్ని గమనించి ఆయనతో పాటు ఉన్న మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, టిడిపి నాయకులు సంద వెంకయ్య, మన్నెం రామయ్య, మన్నెం తిరుపతిలు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే గ్రామ సర్పంచ్ ఇస్రాయిల్యానాదితో సుబ్బానాయుడు, పార్టీ నాయకులు మాట్లాడి, నిర్మాణ పనుల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయని, నాణ్యత లోపం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని, ఇకనైనా నాణ్యతాపరమైన రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రజాధనాన్ని అక్రమంగా ఆర్జిస్తే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించి వెనుతిరిగారు. కొసమెరుపే తరువాత అర్థగంటసేపటికి గ్రామస్తుల తరఫున స్వాములు అనే వ్యక్తి ఎంపిటిసి జంపాని శ్రీనివాసులుకు ఫోన్ చేసి నానా దుర్భాషలాడి, భయానక పదజాలంతో బూతులు తిట్టడం జరిగింది. ఈ మేరకు ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు తనను తిట్టిన స్వాములు అనే వ్యక్తిపై కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయించారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం తహశీల్దార్ ఎం.సుభద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్ర మాట్లాడుతూ 13వ తేదీన జరిగే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి జిల్లాపరిషత్ హైస్కూల్లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎఎస్‌పేట మండలంలో 1170 మంది పట్టభద్రులు ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే 50 మంది ఉపాధ్యాయ ఓటర్లుగా ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ, ఇంటర్నెట్, ప్రత్యేక వైద్య శిబిరం, మరుగుదొడ్లు తదితర కనీస అవసరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు మీరావలి, రాఘవులు, ఎస్‌ఐ పాల్గొన్నారు.

పాఠశాలలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : కొండ బిట్రగుంట గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మద్దులూరి మోహనరావు జ్ఞాపకార్థం మజ్జిగ, చలివేంద్రాన్ని ఎస్‌ఐ ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ స్థానిక ప్రధానోపాధ్యాయులు మద్దులూరి. ప్రసాదరావు వారి తండ్రి జ్ఞాపకార్థం మజ్జిగ, చలివేంద్ర శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో భక్తులకు మజ్జిగ మంచినీళ్లను పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేగా.విజిత, మెడికల్ ఆఫీసర్ పాండురంగనాథ్, ఉపాధ్యాయులు ఆచారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో సోమవారం దాత కె.మానస ముగ్గురు నిరుపేద ఒంటరి మహిళలకు రూ.10 వేలు విలువచేసే గృహోపకరణాలు అందజేశారు. అలాగే ఇందిరా నగర్లో అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమైన ఇంగిలాల.ప్రాంచీలికి, కాలేయరంగం సమీపంలో రోడ్డు పక్కన పట్టలతో ఇల్లు నిర్మించుకోని జీవనం సాగిస్తున్న వృద్ధ అంధ యాచకుడు మేకల కన్నయ్యకు నిత్యావసర వస్తువులు, నగదును అందజేశారు. వీరితోపాటు కాలేయరంగం సమీపంలో ఉన్నపేదలకు తినుబండారాలు కూడా అందించారు. ఈ సందర్భంగా దాతకు సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఒ ఏజాక్ ప్రవీణ్ ఆకస్మిక తనిఖీ చేసిన సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అరుంధతీయవాడ ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలును పరిశీలించారు. భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేసి 70 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పౌష్టికాహారం అందజేస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : రాబోయే పదవ తరగతి పరీక్షల దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తల్లిదండ్రులు తోడ్పాటు ఎంతో అవసరమని విద్యార్థులు సెల్‌ఫోన్లకు, టీవీలకు వీలైనంతవరకు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులను శ్రద్ధగా చదివించి పదవ తరగతి పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో కలిసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెప్పోత్సవం ఉభయ దాతలు మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఆలయ ఛైర్మన్ పి బి జగన్నాధ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో అనంతరాజు కృష్ణంరాజు, శేఖర్ రెడ్డి, బిజ్జం వేణుగోపాల్ రెడ్డి, దర్జా ప్రభాకర్ గౌడ్, కే.గోపిక్రష్ణ, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'కెజిబివి'లో సరస్వతి పూజ

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సోమవారం సరస్వతి పూజలు నిర్వహించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి దేవికి అభిషేకాలు చేసి టెంకాయలు కొట్టారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఎఎస్‌పేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజలను ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సరస్వతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ప్రసాద్ సరస్వతి పూజలను ఘనంగా నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ కెజిబివిలో పదో తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థినులు బాగా చదివి పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా హెడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వి.వెంకటేశ్వర్లు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎల్.దివ్యలు విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈతకెళ్లి యువకుడు మృతి

జగదీష్ (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు : చెరువులో ఈతకెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన ముత్తుకూరు మండలం వల్లూరు చెరువులో సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు... నెల్లూరు ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన కన్నప్ప జగదీష్ (27) వల్లూరు శివాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల వ్యాపార నిమిత్తం గత నాలుగు రోజులుగా ఆలయం వద్ద భార్యాభర్తలు పండు అమ్ముకుంటూ ఉన్నారు. తన తల్లిదండ్రులు స్నేహితులతో కూడా వచ్చి వ్యాపారం చేస్తున్నారు. వసంతోత్సవం పూర్తయ్యాక స్నానం చేసేందుకు చెరువులో ఈత కొడదాం దిగారు. ఈత కొడుతూ కొద్ది దూరం వెళ్లి జగదీష్ అదృశ్యమయ్యాడు. అక్కడ ఉన్న స్థానికులు అతను మునిగిపోయాడంటూ కేకలు పెట్టడంతో చుట్టుపక్కల వారు వచ్చి స్థానిక సర్పంచ్ పక్షికారి ప్రతాప్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ప్రతాప్ ఫోన్ ద్వారా ఎస్‌ఐ శివకృష్ణారెడ్డికి సమాచారం అందించారు. దీంతో పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి వెతికించారు. అయితే చీకటి కావడంతో మృతదేహం దొరకలేదు. మంగళవారం ఉదయం వచ్చి మృతదేహాన్ని వెలికి తీసే ప్రయత్నం చేయవచ్చు అంటూ పోలీసులు సంఘటన స్థలం నుండి వెళ్లిపోయారు. సంఘటన స్థలాన్ని స్థానిక తహశీల్దార్ మనోహర్ బాబు పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుతా..

ఎన్నికల ప్రచారంలో పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి

మాట్లాడుతున్న పొక్కిరెడ్డి బాబురెడ్డి

వరికుంటపాడులో మాట్లాడుతున్న పొక్కిరెడి బాబురెడ్డి

ప్రజాశక్తి-సీతారామపురం : ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో పోరాడుతానని పిడిఎఫ్ బలపరిచిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ విద్యా రంగంలో మొదటి నుండి పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నామని, ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠాలు చెప్పలేని పరిస్థితి నెలకొందని, ఉన్నతవిద్యకు వెళితే ప్రతిపాఠశాలలో అవుట్‌సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా తక్కువ వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం కాలాన్ని నెట్టుకొస్తుందన్నారు. విద్యా రంగంలో సుమారు 30 వేల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేచి చూసే పరిస్థితి నెలకొందన్నారు. విద్యారంగంలో ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసి పాఠశాలల మూతవేతను ఆపాలని, అవుట్‌సోర్సింగ్ గెస్ట్ ఫ్యాకల్టీలకు మినిమం టైం స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, జులై 31 కి కొత్త పిఆర్‌సి రావాల్సి ఉన్నా ప్రభుత్వం ఇప్పటివరకు కమిటీని వేయకపోవడం విడ్డూరంగా ఉందని తొందరగా 12వ పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయాలని ఎన్నికల కమిషన్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే గిఫ్ట్‌లకు తాయిలాలు ఓటర్లు లొంగకుండా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భోగ్యం శ్రీనివాసులు, గొడ్లవేటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ నాయకులు సిహెచ్ ప్రతాప్, సారే సురేష్, వై.లక్ష్మయ్య, సిహెచ్.రవీంద్రారెడ్డి, ఓ.నరసింహారాజు, ఏ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తూర్పు రాయలసీమ పిడిఎఫ్ టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం టీచర్లతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా అయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నిరుద్యోగులను మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆ ఇబ్బందులు తీరాలంటే మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల యుటిఎఫ్ జిల్లా నాయకులు నాగార్జున, ప్రధాన కార్యదర్శి వివి సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు నాగార్జున, కరిముల్లా, హజరత్, కాంతారావు, డి.వెంకటేశ్వర్లు, ప్రభుదాసు, హరిచంద్ర ప్రసాద్, ఎల్‌వి రమణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి సోమవారం గట్టుపల్లి, చింతలపాలెం, జలదంకి ఓటరు అభ్యర్థులు ఇంటింటి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వం రంగ సంస్థల పరిరక్షణ ప్రజా కార్మిక ఉద్యోగ నిరుద్యోగ సమస్యలు పరిష్కారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. శాసన మండలిలో ప్రజల గొంతుక వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులైన తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి మీగడ వేంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ మేరకు కరపత్రాలు ద్వారా హాస్పిటల్, హైస్కూల్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్, పోస్టు ఆఫీసు, రెవెన్యూ, ప్రభుత్వ కార్యాలయలు తదితర వద్ద ఓటర్లను సంప్రదించి కరపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో మార్చి 13న జరుగుతున్న శాసన మండలి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చేజర్ల : తూర్పు రాయలసీమ పట్టభద్రులు,ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుంచి పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సోమవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.లక్ష్మీపతి ప్రచారం చేశారు. మండలంలో ఉపాధి హామీ, తహశీల్దారు కార్యాలయాల్లో, పుట్టుపల్లి, ఉలవపల్లి, కొట్టాలు, చేజర్ల, పెరుమళ్లపాడు గ్రామ సచివాలయాల్లో ప్రచారం చేశారు.

ప్రజాశక్తి-కావలి : కావలి రెండో వార్డు ఇస్లాంపేట, సచివాలయం తదితర ప్రాంతాలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని సోమవారం డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దల సభలో నిరుద్యోగులు, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్, ఉపాధ్యాయ, కార్మిక వర్గ, ప్రయివేట్ విద్యాసంస్థల లెక్చరర్ల ఉపాధ్యాయుల, తరఫున ప్రశ్నించే అభ్యర్థి పిడిఎఫ్ తరఫున పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి కూడా మొదటి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, వై.కృష్ణమోహన్, పసుపులేటి పెంచలనరసింహం, గోచిపాతల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం నుండి పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండల సిఐటియు బృందం పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఇంటింటికి తిరిగి పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బత్తల రత్నయ్య, దండు జాన్సన్, శిరంగి రమణయ్య, సయ్యద్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-దగదర్తి

అవినీతి అక్రమార్కులకు కొమ్ముకాస్తూ దళితులపై దాడులు చేస్తున్న దగదర్తి ఎస్ఐ సుమన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి మందా శీనయ్య ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో కౌలు చేసుకుంటున్న దళితుడైన రవి తమ పొలంలోని పంటను కోసుకుంటుండగా ఎస్ఐ సుమన్ పోలీసును పంపి అడ్డుకోవడం దారుణమన్నారు. అంతేకాకుండా సభ్యసమాజం తలవంచుకునేలా అసభ్య పదజాలంతో తిట్టి, బెదిరించడం దుర్మార్గమన్నారు. ఫ్రెండ్లీ పోలీసు అంటు ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో పెట్రోల్ బంకులో పని చేస్తున్న దళిత విద్యార్థిని బెదిరించడం, దగదర్తిలో మల్లికార్జున అనే వ్యక్తిని దారుణంగా హింసించడం లాంటి అనేక సంఘటనలు ఈ ఎస్ఐ చేశాడని ఆరోపించారు. ప్రస్తుతం పంటను కోయకుండా అడ్డుపడిన ఎస్ఐ గత నవంబర్‌లో నాటిన పైరును ట్రాక్టర్‌తో తొక్కించి వేశాడన్నారు. మళ్లీ కష్టపడి నాట్లు వేసుకున్నాడనే కోపంతో రవిని దారుణంగా కొట్టాడని తెలిపారు. సివిల్ విషయాల్లో తలదూర్చవద్దని, రవిని కౌలు చేసుకోనివ్వాలని, అలాగే రవి పంటకు రక్షణ కల్పించాలని ఎస్‌సి రాష్ట్ర కమిషన్ ఆదేశించినా ఎస్ఐలో మార్పు రాలేదన్నారు. సివిల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ దళితులను ఇబ్బంది పెడుతున్న ఎస్ఐ సుమన్‌పై కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్‌పి విజయరావు స్పందించి సస్పెండ్‌తోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కెవిపిఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. దళితుడు రవికి న్యాయం జరగకపోతే కెవిపిఎస్ తరఫున ఆందోళనలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి ఆత్మకూరులోని బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా సొంత నిధులతో మైక్‌సెట్‌ను బహూకరించారు. తమ పాఠశాలకు మైక్ సిస్టమ్‌ను అందజేయాలని విద్యార్థుల తరఫున కోరడంతో స్పందించిన బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా వెంటనే మైక్ సెట్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆత్మకూరుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సాదిక్ సోమవారం పాఠశాలకు చేర్పించారు. అడిగిన వెంటనే అందజేసిన డాక్టర్ షకీలాకు విద్యార్థుల తరఫున పాఠశాల హెచ్ఎం శ్రీలక్ష్మి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేక్ కత్తిరిస్తున్న ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

గ్లోబల్ సమ్మిట్ విజయవంతంపై వైసిపి సంబరాలు

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విశాఖలో రెండు రోజుల క్రితం జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ -2023 విజయవంతమైన సందర్భంగా సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పెట్టుబడిదారుల సదస్సులో దాదాపు 13లక్షల కోట్ల పెట్టుబడులు పెడతామని పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, తద్వారా రాష్ట్రంలో 6లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. గతంలో ప్రతిపక్షాలు కేవలం చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రంలోకి పరిశ్రమలు వస్తాయని, పచ్చ మీడియా ద్వారా ప్రచారం చేశాయని, కానీ, ఈనాటి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ -2023 ద్వారా సిఎం జగన్ మోహన్ రెడ్డి సమర్థత ఏమిటో రుజువయ్యిందని పేర్కొన్నారు. ఆయన సహాయంతో కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు ఒకే వేదికపైకి రావడమే కాకుండా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులను పెడుతూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల సమావేశాలకు రిలయన్స్ గ్రూపు ఛైర్మన్ ముఖేష్ అంబానీతో పాటు కరణ్ అదానీ 30కిపైగా కార్పొరేట్ దిగ్గజాలు హాజరు కావడం చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, అమరావేదగిరి సుబ్బారాయుడుగుప్తా, గుడ్లూరు మాల్యాద్రి, యెగురు చిన్న పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

8కాళ్లతో ఉన్న గొర్రెపిల్ల

వింత గొర్రెపిల్ల జననం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో గొల్లపల్లి నగేష్ అనే రైతుకు చెందిన గొర్రె ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో వింత పిల్ల జన్మనిచ్చింది. ఎనిమిది కాళ్లు ఓ తలతో గొర్రె పిల్ల పుట్టింది దీనిని చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. పుట్టిన అరగంట వ్యవధిలో గొర్రె పిల్ల, తల్లి మృతి చెందడం జరిగింది. జన్యు లోపంతో పుడతాయని పశువైద్యులు తెలిపారు.

ఆందోళనలో పొగాకు రైతులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న మూలి వెంగయ్య

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో మార్చి 9నుండి పొగాకు కొనుగోళ్లు ప్రారంభం కానుండగా ధరలు ఎలా ఉంటాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, పొగాకు బోర్డ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య అన్నారు. విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు సాగు కోసం అధిక పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వ్యవసాయంలో యాంత్రీకరణ వచ్చిన తర్వాత రైతు శ్రమ తగ్గిపారిశ్రామికంగా ఎరువులు, పురుగుమందులు విత్తనాలు ధరలు విపరీతంగా పెరిగాయని, భూమిని సేద్యం చేయాలన్న ఎకరాకు రూ.2వేలు, పొగనారు రూ.1500 నుండి రూ.2500లు, కట్టెలు టన్ను రూ.2000నుండి ఒక్కరిగా రూ.3500 పెరగడంతో పొగాకు రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. నిత్యావసర ధరలు పెరగడంతో కార్మికులు కూలీలు పెరిగాయన్నారు. బ్యారన్‌కు ఒక్కసారి పొగాకు రెలుపునకు రూ.15వేలనుండి రూ.30వేల వరకు కూలీలు పెరగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు .బ్యారన్‌కు సగటున రూ.7లక్షలు పెట్టుబడి పెట్టారని రైతులు తెలిపారు. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ చెప్పిన విధంగా రూ.7లక్షలు ఖర్చు పెట్టినప్పుడు రైతుకు రూ.3లక్షలు ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. మొదటి రకం పొగాకుకు రూ.25వేలు, రెండవ రకం రూ.20వేలు, మూడవరకం రూ.15వేల సగటున రూ.20వేలు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. ఈ ఏడాది జరిగే పొగాకు వేలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించుకొని రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చూడాలని కోరారు.

వెంకటరత్నంకు ఎంఎల్ఎ ఘన నివాళులు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి మాతృమూర్తి స్వయంపాలకుల వెంకటరత్నంకు ఎంఎల్ఎ ఘన నివాళు లర్పించారు. సోమవారం మర్రిపాడు మండలం కంప సముద్రం గ్రామంలో ప్రచార కార్యదర్శి శాంతికుమారి తల్లి స్వయంపాకుల వెంకటరత్నమ్మ వైకుంఠ సమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని స్వామి సేవలను కొనియాడారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరి ధనుంజయ రెడ్డి, మండలాల కన్వీనర్లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బిజ్జంపల్లిలో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

బేటీ బచావో - బేటీ పడావో అనే నినాదాలతో బండగానిపల్లి పంచాయతీ పరిధిలోని బిజ్జింపల్లి గ్రామంలో సోమవారం విద్యార్థులతో కలిసి ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పంచాయతీలోని అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాల్య వివాహాలు చేయకూడని చదువుకునే వయసులో ఆడపిల్లలను చదివించాలని, గర్భంలో ఉన్న ఆడపిల్లలను చంపటం నేరమని, వేధింపులు, గృహహింసలపై సచివాలయం మహిళా పోలీస్‌కు లేదా అంగనన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నేడు ఆడపిల్లల సంఖ్యలో గణనీయంగా తగ్గుదల ఏర్పడిందని ఈ వ్యత్యాసం దేశానికే ప్రమాదమని వివరించారు. ఈ అవగాహనా ర్యాలీలో విద్యార్థులు, బాలింతలు, గర్భిణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలో డిప్యూటీ డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ హరిప్రసాద్

మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవకతవకలపై పలు కథనాలు ప్రచురితమవగా స్పందించిన అధికారులు స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయుని రాతపూర్వక వివరణ కోరినట్లు డిప్యూటీ డిఇఒ హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాలికల వసతులపైన జగనన్న గోరుముద్ద మధ్యాహ్నం భోజనంపై పలు విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో అక్కడున్న సిబ్బందికి పలు సూచనలు చేసి ఖచ్చితంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాదాపు 120పైగా విద్యార్థినులు ఆ స్కూల్లో విద్యాభ్యాసం చేస్తుండగా అందరికీ కలిపి మరి దారుణంగా ప్లాస్టిక్ పట్టలతో కవరు చేసిన ఒక చిన్న మూత్రశాల ఉండడం ఆయనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వెంటనే ఆయన ఉపాధ్యాయులందరితో సమావేశం ఏర్పాటు చేసి నాడు నేడు పనుల విషయమై ఆరా తీయగా బిల్లుల విషయమై పనులు ఆగిపోయినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వెంటనే ఆయన బాలికలకు మరుగుదొడ్లను యుద్ధ ప్రాతిపదిన ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఇదే సమయంలో పిల్లల తల్లిదండ్రులు కొంతమంది గ్రామస్తులు డిప్యూటీ డిఇఒ స్కూలుకు వచ్చిన విషయం తెలుసుకొని ఆయనను కలవడానికి ప్రయత్నించారు. వారితో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన వాళ్ల లేవనెత్తిన బాలికల మరుగుదొడ్డి, పలు సమస్యలకు వెంటనే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. విచారణ పూర్తయిన తర్వాత డిఇఒకు పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎంఇఒ మస్తాన్ వలీ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : వాలీబాల్ ప్రథమ, ద్వితీయ బహుమతుల విజేతలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ అందజేశారు. సోమవారం స్థానిక హై స్కూల్ గ్రౌండ్‌లో నెల్లూరు టీం ఉదయగిరి టీములకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల వ్యాప్తంగా వివిధ మండలాల నుండి 38 టీములు పాల్గొన్న వాలీబాల్ టోర్నమెంటును ట్రస్ట్ ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. ఉదయగిరి టీం నెల్లూరు టీముల మధ్య మ్యాచ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగి చివరికి నెల్లూరు టీం విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుందన్నారు. ప్రథమ బహుమతి రూ.25,116 సొంతం చేసుకున్నారు. రన్నర్‌గా ఉదయగిరి టీముకు రెండవ బహుమతి రూ.15,116 సొంతం చేసుకుందని తెలిపారు. కార్యక్రమంలో షేక్.రియాజ్, సయ్యద్ సంధాని హుసేని, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, నిర్వాహకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PUVVADA DHANA LAKSHMI (Before Marriage) wife of BOTLAGUNTA SASIDHAR, Resident of H.No.3-3A, Kammapalem, Musunuru, KAVALI-524201, SPSR Nellore Dist. A.P., hereby declare that I have changed my name as

BOTLAGUNTA USHA

(after Marriage)

hereafter call all purpose in future